www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

ప్రజా విశ్వంభర

అక్షరం సాక్షిగా..

బుధవారం

08-07-2026

RNI No : TGTEL/25/A1676

సంపుటి : 01 | సంచిక : 356 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా|| కాచం సత్యనారాయణ
CMD

# స్నేహితులకు 'కాపీరైట్' వర్తించదు

- భారత్-ఇండోనేసియాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ఉన్నాయి
- ఇండోనేసియా ఎన్నికల వ్యవస్థను ఆధునీకరించడంలో సహాయపడతాం
- ప్రత్యేకమైన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్‌ల అభివృద్ధికి భారత్ సాయం చేస్తుంది
- పహల్గాం ఉగ్ర ఘటన సమయంలో భారత్‌కు అండగా ఉన్నందుకు కృతజ్ఞతలు
- ప్రధాని నరేంద్ర మోడీ



2

# సింగరేణి చేతికి తాడిచర్ల-2 బొగ్గు గనులు

- ఇవ్వడానికి ప్రధాని మోడీ అంగీకరించారు
- తాడిచర్ల-2లో 182 మి.టన్నుల బొగ్గు ఉత్పత్తికి అవకాశముంది
- మరో 40-50 ఏళ్లపాటు బొగ్గు ఉత్పత్తి చేయొచ్చు: ప్రధాని మోడీ

**విశ్వంభర, ఢిల్లీ :** తాడిచర్ల2 బొగ్గు గనుల్ని సింగరేణికి ఇవ్వడానికి ప్రధాని మోడీ అంగీకరించినట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఆ బొగ్గు గనులకు సంబంధించి ఈ రోజే తాను సంతకం చేసినట్లు చెప్పారు. తాడిచర్ల2లో 182 మి.టన్నుల బొగ్గు ఉత్పత్తికి అవకాశముందన్నారు. మరో 4050 ఏళ్లపాటు బొగ్గు ఉత్పత్తి చేయొచ్చన్నారు. "ఇతర రాష్ట్రాల్లో సింగరేణి సంస్థ బొగ్గు వేలంలో పాల్గొనేలా చేస్తున్నాం. నైని కోల్ బ్లాక్‌లో 340 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఇవి దాదాపు 3035 ఏళ్లు సరిపోతాయి. నైని కోల్ బ్లాక్‌లో ఏటా 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి కోసం సింగరేణికి అవకాశం కల్పించాం. బొగ్గు ఉత్పత్తితో సింగరేణికి రూ.75 వేల కోట్ల రెవెన్యూ వచ్చే అవకాశం ఉంది. తాడిచర్ల 2 బొగ్గుగనులను సింగరేణికి ఇవ్వాలని గతంలో చాలా మంది సీఎంలు లేఖలు రాసినా ప్రయోజనం లేకపోయింది. తన వంతుగా సింగరేణికి అన్ని రకాలుగా అండగా ఉంటున్నా" అని కిషన్‌రెడ్డి తెలిపారు.




## ఉద్యమకారుల సంక్షేమానికి సమగ్ర విధానాలు రూపొందిస్తాం

- సామాజిక భద్రత, సంక్షేమ ప్రయోజనాలు కల్పించడమే లక్ష్యం
- ఉద్యమకారుల కుటుంబాలకు అన్ని విధాలా న్యాయం జరిగేలా చర్యలు చేపడతాం
- కేయూ విద్యార్థి జేఏసీ నేతలతో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సమావేశం

2






కేసీఆర్‌ది

# ఆర్థిక ఉగ్రవాద కుటుంబం

## నిధులు కొల్లగొట్టేందుకే కేసీఆర్ పక్కా ప్లాన్..

## రీడిజైన్ పేరుతో అంచనాలు పెంచారు

- కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్‌పై కేసీఆర్ విశ్రాంత ఇంజినీర్ల కమిటీ వేశారు
- మేడిగడ్డ బ్యారేజ్ నిర్మించినా నిలబడదని ఆ ఇంజినీర్లు స్పష్టంగా చెప్పారు
- ఆయనకు కావాల్సిన విధంగా నివేదిక ఇవ్వాలని వ్యాప్కోస్‌కు చెప్పారు
- రూ.38వేల కోట్ల ప్రాజెక్టు అంచనాను రూ.81వేల కోట్లకు పెంచారు
- ప్రాజెక్టు చేపట్టిన ఏడాదిలోనే నిర్మాణంలో లోపాలు బయటపడ్డాయి
- పట్టించుకోకపోవడం వల్ల 2023లో కాళేశ్వరం పిల్లర్లు కూలాయి
- కాళేశ్వరం అంశంపై కేసీఆర్ లేఖ రాస్తే శాసనసభలో చర్చిద్దాం
- కాళేశ్వరాన్ని వారం రోజులు కాదు.. మూడేళ్లు అప్పగిస్తాం
- ఏ తప్పూ చేయకపోతే సభకు రావాలి
- కేసీఆర్ చేసిన తప్పులకు తెలంగాణ ప్రజలకు శిక్ష పడకూడదు
- రాష్ట్ర ప్రజలు కట్టిన పన్నులు గోదావరి పాలు కాకూడదు
- మూడు బ్యారేజీలు ఉపయోగపడి ఉంటే.. రాత్రింబవళ్లు ఉండి పూర్తి చేసేవాళ్లం: సీఎం రేవంత్‌రెడ్డి
- ప్రజాభవన్‌లో నీటిపారుదల ప్రాజెక్టులపై సీఎం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

2

మరోసారి కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, వైఫల్యాలు తెరపైకి వచ్చాయి. తాజాగా హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఇవాళ కాళేశ్వరం ప్రాజెక్టుపై నిర్వహించిన అధికారిక పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై, మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షుడు పాల్గొన్నారు. సమావేశం ప్రారంభంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వరదలకు కాళేశ్వరం మోటారు పంపులు మునిగిపోయిన దృశ్యాలను, ఫొటోలను స్క్రీన్‌పై ప్రదర్శించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాళేశ్వరం కేవలం కేసీఆర్ నిధులు కొల్లగొట్టేందుకు వేసిన పక్కా ప్లాన్ అని ఆరోపించారు.

## అర్హులైన ఓటర్లను ఎస్ఐఆర్ ప్రక్రియలో నమోదు చేయించాలి

- ఈ ప్రక్రియ సజావుగా జరిగే విధంగా బిఎల్ఎలు యువత అధికారులకు సహకరించాలి
- అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగానమోదు అయ్యేవిధంగా ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి
- ప్రతి ఓటర్ కు ఎన్యూమరేషన్ ఫారాలు అందే విధంగా బిఎల్ఏ లు బిఎల్ఓ లు పని చేయాలి
- శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్



2



## తెలంగాణ టూరిజం అభివృద్ధికి రోడ్‌మ్యాప్ సిద్ధం చేయాలి

- కొత్త టూరిజం డెస్టినేషన్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- విజయవంతమైన ఎకో-టూరిజం నమూనాలను అధ్యయనం చేసి అభివృద్ధి చేయాలి
- పర్యాటక ప్రాంతాలను గుర్తించేందుకు ముగ్గురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయాలి
- హైదరాబాద్‌కే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకోవాలి
- పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

2

## లేబర్ కోడ్స్‌పై తొందరపాటు నిర్ణయాలు ఉండవు

- ప్రతి అంశంపై సమగ్రంగా చర్చలు జరిపిన తరువాతే నిర్ణయం తీసుకుంటాం
- కార్మికులు నిర్దిష్ట అంశాలపై సూచనలను లిఖితపూర్వకంగా ఇవ్వాలి
- కార్మికుల సంక్షేమంతోపాటు పరిశ్రమల ప్రయోజనాలను పరిరక్షించాల్సిన అవసరం ఉంది
- పరిశ్రమల అవసరాలపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది
- రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



2

## రెవెన్యూ, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు మహర్దశ

- శాశ్వత భవనాల నిర్మాణాన్ని ప్రభుత్వం వేగవంతం చేస్తోంది
- ఈ భవనాలన్నీ ఒకే నమూనాలో, ఆధునిక సౌకర్యాలతో నిర్మించనున్నాం
- ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేలా రూపొందిస్తాం
- వీటి నిర్మాణ బాధ్యతను తెలంగాణ హౌజింగ్ కార్పొరేషన్‌కు అప్పగించాం
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి

2



## ఈసీ పరిధిలోనే తేల్చుకోవాలి

- 'తెలంగాణ రక్షణ సమితి' పేరు కేటాయింపుపై ఢిల్లీ హైకోర్టుకెళ్లిన ఎమ్మెల్సీ కవిత
- ఈసీ నోటీసులకు ముందుగా సమాధానం ఇవ్వాలన్న న్యాయస్థానం
- ఈసీ విధుల్లో తాము ఇప్పుడే జోక్యం చేసుకోలేమని స్పష్టం

2



## ఆయిల్ పామ్ సాగు విస్తరణకు అత్యంత ప్రాధాన్యత

- జిల్లాల వారీగా అవసరమైన మొక్కల డిమాండ్‌ను ముందుగానే అంచనా వేయాలి
- ఆయిల్ పామ్ సాగులో డ్రిప్ ఇరిగేషన్ కీలక పాత్ర పోషిస్తుంది
- పరికరాల సరఫరాలో కూడా ఎటువంటి అంతరాయం ఏర్పడకుండా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

2

## రాజకీయాలకతీతంగా ఉప్పల్‌ను అభివృద్ధి చేస్తా

- త్వరలోనే లక్ష ఇందిరమ్మ ఇళ్లు కట్టి పేదలకు అందిస్తాం
- 2034లోగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- నర్సరీ నుంచి 12వ తరగతి వరకు అల్పాహారం, నాణ్యమైన భోజనం అందిస్తున్నాం
- విద్యార్థుల కోసం ఏటా రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం: సీఎం రేవంత్ రెడ్డి

3

